క్లుప్తంగా

ఓటరు స్లిప్పులు సక్రమంగా పంపిణీ చేయాలి

గోస్పాడు: ఓటరు స్లిప్పులను సిబ్బంది సక్రమంగా పంపిణీ చేయాలని తహసీల్దార్ భార్గవి సూచించారు. స్థానిక కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఇంటింటికీ తిరిగి ఓటరు జాబితాలో పేర్లు ఉన్న ప్రతి ఒక్కరికి స్లిప్పులు పంపిణీ చేస్తున్నారన్నారు. మండలంలో 31,645మంది ఓటర్లు ఉన్నారని, ఇప్పటికే 28,216 మందికి స్లిప్పులు అందజేసినట్లు చెప్పారు. మిగిలిన వారికి శుక్రవారం సాయంత్రంలోపు పంపిణీ చేస్తామని వివరించారు.

ప్రవేశ పరీక్షలో విద్యార్థి ప్రతిభ


వల్లతాటి బాబు

గోస్పాడు: 2024–25 విద్యా సంవత్సరానికి మోడల్ స్కూల్‌లో ఆరో తరగతి ప్రవేశానికి ఇటీవల పరీక్ష నిర్వహించగా మండలంలోని ఎం.కృష్ణాపురం విద్యార్థి వల్లతాటి బాబు 70 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచాడు. అదే పాఠశాలలో జాకీర్ హుసేన్, లాస్యశ్రీ, సాహితి, జహీర, అర్చన అర్హత సాధించారని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎంఈఓలు అబ్దుల్ కరీం, సురేంద్రనాథ్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ఉయ్యాలవాడ : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రఘురాం తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరుగుతుందని, అన్ని శాఖల అధికారులు తగు సమాచారంతో హాజరు కావాలని కోరారు.

ఎన్‌డీఏ అభ్యర్థులను ఓడించాలి

నంద్యాల(న్యూటౌన్): ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులను ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకున్నప్పుడే దేశాన్ని కాపాడుకోగలమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని సీపీఎం కార్యాలయం వద్ద పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అంబానీ, అదానీలను కుబేరులను చేసి పేదలను నిరుపేదలుగా మార్చిందని మండిపడ్డారు. నిత్యావసర ధరలు, ప్రఖ్యాత కంపెనీలను విక్రయించడం, ఉద్యోగాలు కల్పించకపోవడం, కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక నిర్ణయాలతో వ్యవస్థలను భ్రష్టుపట్టించారన్నారు. ఎన్‌డీఏకు మద్దతు ఇస్తున్న పార్టీల అభ్యర్థులను ఓడించాలని కోరారు. సీపీఎం రమేష్‌కుమార్, తోటమద్దులు, రత్నమయ్య, రామచంద్రుడు, బాలవెంకట్, భాస్కర్, దర్శనం, వెంకటలింగం పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు


చాగలమర్రి: మండల కేంద్రం సమీపంలోని జాతీయ రహదారి –40పై కూలూరు రస్తా వద్ద గతనెల 13న స్కూటీని కారు ఢీ కొట్టిన ప్రమాదంలో చాగలమర్రికి చెందిన శ్రీకాంత్, సాయి గాయపడగా చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించారు. చికిత్స అనంతరం కోలుకొన్న వారు గురువారం ఫిర్యాదు చేయడంతో కారు డ్రైవర్ జి.వినోద్ కుమార్‌పై కేసు నమోదు చేశామని ఎస్ రమణయ్య తెలిపారు.

తగ్గిన తర్తూరు రంగనాథుడి హుండీ ఆదాయం


హుండీ కానుకలు లెక్కిస్తున్న భక్తులు

జూపాడుబంగ్లా: తర్తూరు శ్రీలక్ష్మీరంగనాథుని జాతర ముగియడంతో గురువారం దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ శశికుమార్, ఈఓ ఏడీ వెంకటరమణ అధ్వర్యంలో హుండీల ఆదాయాన్ని లెక్కించారు. స్వామివారి సన్నిధిలోని రెండు శాశ్వత హుండీలు, అమ్మవారి సన్నిధిలోని ఓ హుండీ లోని కానుకలను భక్తులు లెక్కించగా రూ.7,22,308ల నగదు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. బుధవారం లెక్కించిన మూడు తాత్కాలిక హుండీల్లో రూ.4,42,901ల నగదు కలిపి మొత్తంగా 11,65,209 నగదు సమకూరినట్లు వెల్లడించారు. ఎండల తీవ్రత వల్ల భక్తుల రాక తగ్గటంతో గతేడాది కంటే ఈ ఏడాది రూ.1,09,369 ఆదాయం తగ్గినట్లు ఈఓ తెలిపారు.

దత్తాత్రేయస్వామికి విశేష పూజలు


ప్రత్యేక అలంకరణలో స్వామివారు

శ్రీశైలంటెంపుల్: లోక కల్యాణం కోసం శ్రీశైల దేవస్థానం గురువారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం కింద వెలసిన దత్తాత్రేయ స్వామికి దేవస్థానం అధికారులు, అర్చకులు విశేష పూజలను నిర్వహించారు. పూజా కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతి పూజ జరిపించారు. అనంతరం దత్తాత్రేయస్వామికి అభిషేకాది, అర్చనలు చేసి ప్రసాద వితరణ గావించారు.


రామచంద్రాపురంలో బిజేంద్రారెడ్డి చేపట్టిన రోడ్‌షోలో పాల్గొన్న ప్రజలు


అమ్మిరెడ్డినగరంలో రోడ్‌షోలో పాల్గొన్న మహిళలు

రాక్షస పాలన వద్దు.. జగనన్న సుపరిపాలనే ముద్దు

దొర్నిపాడు: ఐదేళ్ల క్రితం జగనన్నను దీవించినందుకు ఇంటికే సంక్షేమ పథకాలను అందించారని మరోసారి ఆశీర్వదించి సుపరిపాలనకు బాటలు వేసుకుందామని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి , జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అన్ని గ్రామాల్లో భూమా కిశోర్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. అయన మాట్లాడుతూ టీడీపీ వస్తే రాక్షస పాలన వస్తుందన్నారు. ప్రజల కోసం పనిచేసే జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి తెచ్చుకోవాలంటే మీరంతా ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానంద రెడ్డిని గెలిపించేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఐదేళ్లలో మంచి జరిగింటేనే ఓటు వేయమని అడుగుతున్నాం.. మరి ఆ ధైర్యం చంద్రబాబుకు ఉందా అని ప్రశ్నించారు.

మన సొంతూరులో భారీ మెజార్టీ వస్తుందని..

మా సొంతగడ్డ అంటూ గొప్పలు చెప్పే టీడీపీ అభ్యర్థి అఖిలప్రియ మండలానికి ఏం చేసిందని భూమా కిశోర్‌రెడ్డి ప్రశ్నించారు. సొంతూరు డబ్ల్యా కొత్తపల్లెకు మంత్రిగా ఉండి రోడ్డు వేసుకోలేక పోయావు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక రోడ్డు వేశారని చెప్పారు.


డబ్ల్యా. గోవిందిన్నెలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే గంగుల, ప్రభాకర్ రెడ్డి

డబ్ల్యా కొత్తపల్లెలో వైఎస్సార్‌సీపీకి భారీ మెజార్టీ వస్తుందని చెప్పారు. ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ శకుంతల, సొసైటీ చైర్మన్లు భూమా చెంచిరెడ్డి, బాలవెంకటరెడ్డి, పార్టీ మండల ప్రెసిడెంట్ బత్తుల నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్స్ మోహన్‌నాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శివారెడ్డి, నాయకులు భూమా వీరభద్రారెడ్డి, శ్రీపతి ప్రసాద్, సుభాష్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, చౌడయ్య, ప్రసాద్, తిమ్మయ్య, జాకీర్ బాషా, శాంతయ్య, కృష్ణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ప్రసాద్, డీలర్ పెద్దన్న, చిన్నమద్దిలేటి, కరిముల్లా, రఫీ, నాగేష్, జక్కుల రాముడు, శ్రీనివాసరెడ్డి, శ్రీరాములు, నర్సారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, మనోహర్‌రెడ్డి, విజయ్, చిన్నా, హుసేన్, బత్తుల కృష్ణ, పురుషోత్తం రెడ్డి, గోపాల్, బ్రహ్మయ్య, రత్నబాబు, మహేష్, పల్లె శంకర్‌రెడ్డి, డీలర్‌శివుడు, సర్పంచులు శివరామిరెడ్డి, మాధవీలత, మాధవీ, వెంకటేశ్వర్లు, కాంట్రాక్టర్ శివరామిరెడ్డి పాల్గొన్నారు.


అవ్వా.. బిజేంద్రాను గెలిపించాలి.. వృద్ధురాలిని ఓటు అడుగుతున్న గంగుల అవంతికా రెడ్డి


ఆళ్లగడ్డలో ఓటు అభ్యర్థిస్తున్న ఎస్వీ జగన్‌మోహన్‌రెడ్డి, గంగుల సుదర్శన్‌రెడ్డి

ఆళ్లగడ్డ: అధికారమే పరమావధిగా అలవికాని హామీలతో మరోసారి మోసం చేసేందుకు చంద్రబాబు యత్నిస్తున్నాడని, ప్రజలు మాయ మాటలు నమ్మరాదని గంగుల అవంతికారెడ్డి కోరారు. గురువారం మండలంలోని మిట్టపల్లె గ్రామంలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సంక్షేమాభివృద్ధిని కొనసాగించుకునేందుకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

➡ ఆళ్లగడ్డ అసెంబ్లీ అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి, నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని మరోసారి గెలిపించేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని విజయ డెయిరీ చైర్మన్ ఎస్వీ జగన్, పార్టీ సీనియర్ నాయకుడు గంగుల సుదర్శన్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. గురువారం పట్టణంలోని ఎల్ఎం కాంపౌండ్, ఏసునాథపురం కాలనీల్లో విస్తృతంగా ప్రచారం చేశారు.

ఉయ్యాలవాడ : వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపించుకుంటే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సాధ్యమవుతుందని పార్టీ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, పార్టీ నాయకుడు సిద్ధార్థరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కొండుపల్లె, ఆర్.పాంపల్లె గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.అంబటి తులసిరెడ్డి, క్రిష్టిపాటి శేఖర్‌రెడ్డి, పోచా రాధాకృష్ణారెడ్డి, సర్పంచ్ చాబోలు లక్ష్మీదేవి, ఎంపీటీసీ సభ్యులు శివమ్మ, గగ్గెర వెంకటేశ్వర్లు, కపురం శ్రీనివాసరెడ్డి, మధుబాబు, కందుల వెంకటసుబ్బారెడ్డి, ఆవుల నరసింహుడు, ముసాని శివానందరెడ్డి, లాలమ్మగారి హుసేని, కొట్టం దస్తగిరి, ధనుంజయరెడ్డి, చిన్న వెంకటసుబ్బారెడ్డి, చెన్నూరు భాస్కర్‌రెడ్డి, ఉప సర్పంచ్ పార్థసారథిరెడ్డి, బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే.. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ, పోచా శృతి మహిళలకు పిలుపునిచ్చారు. గురువారం బోడెమ్మనూరు, పుచ్చకాయలపల్లె గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దుత్తల మీనాక్షి, బుడ్డా పద్మావతమ్మ, పోచా రాధమ్మ, గ్రామ సర్పంచ్ మేకల ఓబులేస్, కర్నాటి రామకృష్ణారెడ్డి, మార్తుల పెద్దపుల్లారెడ్డి, సుధాకర్‌రెడ్డి, వీరారెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.


బోడెమ్మనూరులో ప్రచారం చేస్తున్న ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ, పోచా శృతి


ఆర్.పాంపల్లెలో ఓటు అభ్యర్థిస్తున్న సిద్ధార్థరెడ్డి

రుద్రవరం: సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని పుట్లాలమ్మ క్షేత్ర చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, గంగుల సారికారెడ్డి,ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘురెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. గురువారం మండలంలోని ఆలమూరులో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ నాయకులు చెప్పే మాయ మాటలకు మోసపోవద్దని సూచించారు. సర్పంచు పాణ్యం లక్ష్మీదేవి,నాగేష్,చంద్ర,శూలం ప్రభాకర్,సుబ్బారావు,బాలయ్య,రహీం,జయరాముడు,అన్సర్, ఉశేని, రాజ,నజీర్,బోజుబాషా, చెన్నయ్య, వైస్ ప్రసిడెంట్ బాల, లక్ష్మీ నారాయణ,పెద్ద ఈశ్వరయ్య, వెంకటస్వామి, ఎర్రం రఘురెడ్డి, గంగిశెట్టి మద్దిలేటయ్య, కృష్ణమూర్తి ప్రసాదరెడ్డి,హరి నారాయణ,వినోద్,పుల్లారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, జాకీర్, నంబర్‌వన్ ఉశేని ఉన్నారు.


ఆలమూరులో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న స్థానికులు


వైఎస్సార్‌సీపీలో చేరిన 5వ వార్డు టీడీపీ నాయకులు

వైఎస్సార్‌సీపీలో చేరిక

బొమ్మలసత్రం: స్థానిక శిల్పా నివాసరంలో గురువారం పట్టణంలోని 5వ వార్డు టీడీపీ నాయకులు బబుదూస్, ఆరిఫ్, జుబేర్, బాబుతో పాటు 30 కుటుంబాలు కౌన్సిలర్ ఆరిఫ్ నాయక్ ఆధ్వర్యంలో, నడిగడ్డ వీధికి చెందిన టీడీపీ నాయకులు మునీర్, ఇమ్రోస్‌తో పాటు 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ నాయకుడు ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరాయి. వారికి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.


పార్టీలో చేరిన చాబోలు టీడీపీ నాయకులు

బొమ్మలసత్రం: నంద్యాల మండలం చాబోలు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు హుసేన్‌బాషా, సద్దాం హుసేన్, అబ్దుల్‌సలాం, అబూ బకర్ సిద్ధిక్, మహబూబ్‌బాషా, కరీంబాషా, అల్లాబకాష్, మాలిబాషా, సర్దార్‌తో పాటు 120 కుటుంబాలు గురువారం శిల్పామోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. వైఎస్సార్‌సీపీ నాయకులు మదర్సా, అహమ్మద్ హుసేన్, రాజగోపాల్‌రెడ్డి, బాలహుసేని, ఉమామహేష్, అబ్దుల్‌సామ్, వేణుగోపాల్‌రెడ్డి, మదుగోపాల్‌రెడ్డి, షేక్ అబ్దుల్, శ్రీనివాసులు, కలామ్, అబ్దుల్ హుసేన్ పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా కలప నిల్వ ఉంచరాదు

మహానంది: ఎలాంటి అనుమతులు లేకుండా కలపను రవాణా చేయడం, నిల్వ ఉంచడం చేస్తే కఠిన చర్యలు తప్పవని బండిఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్‌ఝా తెలిపారు. బండిఆత్మకూరు మండల పెద్దదేవళాపురం గ్రామంలో కార్పెంటర్లు, టింబర్ వర్కర్ల సంస్థలపై గురువారం దాడులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రశీదులు, పర్మిట్‌లు లేకుండా నిల్వ ఉంచిన సుమారు రూ.20 వేల విలువగల కలపను స్వాధీనం చేసుకుని గాజులపల్లె టింబర్ డిపోకు తరలించినట్లు చెప్పారు. దాడుల్లో మొబైల్‌పార్టీ డీఆర్ఓ నాగేంద్రనాయక్, సిబ్బంది పీవీ సుబ్బయ్య, రవీంద్రనాయక్, బీవీ రమణ, తదితరులు పాల్గొన్నారు.

- సచివాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న పింఛన్‌దారులు
- సొమ్ము చేతికందక అవస్థలు పడుతున్న వృద్ధులు
- చంద్రబాబు పాలనను గుర్తు చేసుకుంటున్న వైనం

అయోమయం.. ఆందోళన

రుద్రవరం/శిరివెళ్ల/ఉయ్యాలవాడ/గోస్పాడు: ఈనెల పింఛన్లను బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తామని చెప్పడంతో లబ్ధిదారులు గురువారం పాస్ పుస్తకాలు చేతపట్టుకొని బ్యాంక్‌లు, సచివాలయాల చుట్టూ తిరిగారు. బుధవారం బ్యాంక్‌లకు సెలవు కావడంతో రెండో రోజు ఉదయం ఎనిమిది గంటల నుంచే బ్యాంక్ వద్దకు చేరుకొని నిరీక్షించారు. కొందరి ఖాతాలు పనిచేయకపోవడం, మరికొన్ని తొలగించామని బ్యాంక్ సిబ్బంది చెప్పడంతో మళ్లీ సచివాలయాలకు పరుగులు తీశారు. అసలు తమకు ఏ బ్యాంక్ ఖాతాలో జమ చేశారనేది సచివాలయంలో సమాధానం లభించడం లేదని ఆందోళన చెందుతున్నారు. కాగా కొందరి ఖాతాల్లో పింఛన్ మొత్తం జమ అయినా తీసుకునేందుకు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. ఏది ఏమైనా లబ్ధిదారులు ఎండలో ఇబ్బందులు పడుతూ సాయంత్రం వరకు బ్యాంక్‌లు, బిజినెస్ కరస్పాండెంట్ల వద్ద వేచి ఉండాల్సి వచ్చింది. తమను ఇన్ని ఇబ్బందులు పాలుజేసేందుకు చంద్రబాబుకు మనసెలా వచ్చిందని, తమ ఉసురు తగలక పోతుందా అంటూ పలువురు శాపనార్థాలు పెట్టారు. గతంలో చంద్రబాబు ఇచ్చే పింఛన్ల కోసం తాము రోజుల తరబడి కార్యాయాల చుట్టూ తిరిగిన రోజులను గుర్తుకు చేసుకొని హడలిపోతున్నారు. ఈయన వస్తే తమకు ప్రతినెలా ఈ కష్టాలు తప్పేలా లేవని, జగన్ ఐదేళ్లలో తమను ఏనాడూ ఇబ్బంది పెట్టలేదని గుర్తుకు చేసుకుంటున్నారు.


రుద్రవరం బ్యాంకు వద్ద ఎండలో గుంపుగా ఉన్న దృశ్యం


ఉదయం 8 గంటలకే శిరివెళ్ల మెట్ట వద్దనున్న స్టేట్ బ్యాంక్ వద్ద పడిగాపులు


గోస్పాడు ఏపీజీబీ బ్యాంకు వద్ద వేచి ఉన్న పింఛన్ దారులు

ఆయాసంతో నడవలేకున్నా



వయసు పైబడింది, ఆయాసం ఉంది, ఎర్రగుంట్ల బ్యాంకులో ఖాతా ఎప్పుడో తెరిచాను. పింఛన్ సొమ్ము కోసం గ్రామ సచివాలయం వద్దకు వెళితే ఎర్రగుంట్ల బ్యాంకుకు వెళ్ల మన్నారు.అక్కడికి వెళ్లలేక స్థానికంగా ఉండే మినీ బ్యాంకు దగ్గరకు వెళ్తే..ఆయన డబ్బు లేదు అయిపోయింది రేపు రమ్మన్నాడు. ఎండ తీవ్రత, ఆయాసంతో అంత దూరం నుంచి నడవలేక నాలుగు చోట్ల కూర్చొని ఇంటికి వెళ్తున్నా. వలంటీర్లు ఉన్నప్పుడు సంతోషంగా సొమ్ము చేతికందేది. చంద్రబాబు మమ్మల్ని ఇన్ని కష్టాలు ఎందుకు పెడుతున్నాడో అర్థం కావడం లేదు.

– తప్పెట వెంకటమ్మ, పేరూరు

చంద్రబాబు కంటే ఊసరవెల్లి నయం


25వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శిల్పారవి

బొమ్మలసత్రం: రోజుకొక పార్టీతో జత కడుతూ పూటకొక మేనిఫెస్టోతో రంగులు మారుస్తున్న చంద్రబాబు కంటే ఊసరవెల్లే నయమని నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి విమర్శించారు. పట్టణంలోని 25వ వార్డు కౌన్సిలర్ తెలుగు కృష్ణమోహన్, మాజీ కౌన్సిలర్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో డాక్టర్ నౌమన్‌తో కలిసి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి సీఎం వైఎస్ జగన్ అందిస్తున్న సంక్షేమ పాలనను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ విడుదల చేసిన అబద్ధాల మేనిఫెస్టోను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు బీజేపీ, జనసేనతో జత కట్టిన చంద్రబాబుకు ప్రజలే ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. నంద్యాల పట్టణాన్ని కేవలం మూడేళ్లలో అభివృద్ధి పథం నడిపించామని, మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరింత అభివృద్ధి చేసేందుకు సహకరించాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, రాష్ట్ర దృశ్య కళల డైరెక్టర్ రునీత అమృతరాజ్, రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, జేసీఎస్ కన్వీనర్ దాల్‌మిల్ అమీర్, నాయకులు శ్రీనివాసులు, రమేష్‌కుమార్, అబుణకుమారి, రసూల్ ఆజాద్, చంటి, శివ, బాలాజి, నరసింహస్వామి, వెంకటరమణ, హిదయతుల్లా, షేక్షా, కబీర్, సుకూర్, అబ్దుల్లా,గిరి, లోహిత్, శ్రీను, హుసేన్, అతవుల్లా, రెహిమాన్ పాల్గొన్నారు.


దివ్యాంగుడితో మాట్లాడుతున్న శిల్పా రవి

గోస్పాడు: మళ్లీ ఐదేళ్ల పాటు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి కోరారు. గురువారం మండలంలోని పసరపాడు, శ్రీరామ్ నగర్ గ్రామాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాజకీయాలకు అతీతంగా తాము అన్ని వర్గాల ప్రజకు సహాయం చేశామని, ఎవరి పనులకూ అడ్డు పడలేదని, జగనన్న ఆదేశాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశామని, మరోసారి తనను గెలిపించి అభివృద్ధిని కొనసాగించేందుకు సహకరించాలని అభ్యర్థించారు. పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, ఎంపీపీ ఆర్థర్ సైమాన్, సర్పంచ్ గడ్డం లలితమ్మ, ఎంపీటీసీ ఆళ్లగడ్డ భక్తవత్సల రెడ్డి, నాయకులు డాక్టర్ జూపల్లె రాకేష్ రెడ్డి, బొబ్బిటి దామోదర్ రెడ్డి, గడ్డం ప్రసాద్ యాదవ్, మేరుగ శివుడు, ఉమామహేశ్వర్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, బైరి చిన్న పాపులయ్య,భీమలింగేశ్వరెడ్డి, మేరిగ పుల్లయ్య పాల్గొన్నారు.


పసురపాడులో ప్రజలకు అభివాదం చేస్తున్న శిల్పా రవి


పుసులూరులో ఓటు అడుగుతున్న శిల్పా రెడ్డి


26వ వార్డులో ఓటు అభ్యర్థిస్తున్న నాగిని రవిసింగారెడ్డి


తెల్లపురిలో ఓటు అభ్యర్థిస్తున్న రమాదేవి

నంద్యాల(అర్బన్)/బొమ్మలసత్రం: రాజకీయాలకు అతీతంగా ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని శిల్పా రెడ్డి పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీని గెలిపిద్దాం.. సంక్షేమ పాలనను కొనసాగించుకుందామంటూ మండలంలోని పుసులూరు గ్రామంలో స్థానిక నాయకులు రామకృష్ణారెడ్డి, సర్పంచ్ రామసుబ్బయ్యతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటరమణ, సురేంద్ర, సుధాకర్‌రెడ్డి, హారిక పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని 13వ వార్డులో కౌన్సిలర్ కాల్వ సరస్వతి, వార్డు ఇన్చార్జ్ నాగరాజు, బీసీసెల్ అధ్యక్షులు టైలర్‌శివ ఆధ్వర్యంలో శిల్పా రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, నాయకులు బొల్లెద్దుల రవి, గురునాథ్, కృష్ణమూర్తి, బాలతిమ్మయ్య, నబిరసూల్, దేవి, సుహాసిని, కోడి రమణయ్య, నూర్, మాలిక్, అంజి, సుధాకర్, గురువయ్య, శివకాంత్ పాల్గొన్నారు.

బొమ్మలసత్రం: పేదల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలు అమలు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందామని నాగిని రవిసింగారెడ్డి అన్నారు. పట్టణంలోని 26వ వార్డు కౌన్సిలర్ చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో, 22 వవార్డు రైతునగరంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు బోయరమేష్, పరమేష్, షేక్ మాబాషా, కార్తీక్‌రెడ్డి, అశోక్ కుమార్, సురేష్, షేక్ ముర్తుజా, ప్రభుదాస్, శాలి, రామాంజి, బొమ్మదాసు, ధరణిరెడ్డి,బాచం హరిత, శ్రీను, రామిరెడ్డి, సన్నల వెంకటరెడ్డి, వెంకట శ్రీను, రత్నబాబు చౌదరి, రాజశేఖర్‌రెడ్డి, మధుశేఖర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

గోస్పాడు: గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న వైఎస్సార్‌సీపీకి మరోసారి పట్టం కట్టాలని మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సతీమణి శిల్పా రమాదేవి కోరారు. గురువారం మండలంలోని తేళ్లపురి గ్రామంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. ఆమదాల నారాయణ, లోకేష్, అన్నయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

టీడీపీ ఎన్నికల ప్రచారంలో వీఆర్‌ఏ

రుద్రవరం: ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో పాల్గొనకూడదని, అతిక్రమిస్తే చర్యలు ఉంటాయని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. అయితే ఆ ఆదేశాలను కొందరు ఉద్యోగులు బేఖాతరు చేస్తూ పార్టీల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా గురువారం స్థానిక అమ్మవారిశాలలో టీడీపీ నాయకుడు భూమా విఖ్యాత్‌రెడ్డి మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అందులో దొర్నిపాడు మండలం చాకరాజువేముల వీఆర్‌ఏ అల్లాడి లక్ష్మీదేవి పాల్గొన్నారు. వంశ పారంపర్యంలో భాగంగా ఆమెకు కొన్నేళ్ల క్రితం వీఆర్‌ఏ ఉద్యోగం వచ్చింది. అయితే అక్కడ విధులు నిర్వర్తించకుండా రుద్రవరంలోనే ఉంటూ టీడీపీ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో చురుకుగా పాల్గొంటోంది. కోడ్ ఉల్లంఘించినందుకు ఆమెపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.


రుద్రవరం అమ్మవారిశాలలో టీడీపీ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న వీఆర్‌ఏ లక్ష్మీదేవి

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించం

జూపాడుబంగ్లా: ఉపాధిహామీ పథకంలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేదిలేదని ఉపాధిహామీ పథకం జిల్లా మానిటరింగ్ మరియు ఎవాల్యేషన్ అధికారి భాస్కర్‌నాయుడు హెచ్చరించారు. గురువారం ఉపాధిహామీ పథకం కార్యాలయాన్ని తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉపాధిపనులు నిర్వహించడంతో పాటు కూలీల సంఖ్యను 5 వేలు పైబడి పెంచాలన్నారు. తాటిపాడు గ్రామంలో వెంటనే ఉపాధి పనులు ప్రారంభించేలా చేయాలని ఏపీఓ గౌరీబాయి, ఈసీ నజీర్‌బాషాలకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నూర్జహాన్, ఏపీఓ గౌరీబాయి పాల్గొన్నారు.

దేవస్థాన ఉద్యోగిని సంజాయిషీ కోరిన ఈఓ

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న సూపరింటెండెంట్ స్థాయి అధికారి ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబుతో కలిసి ఫోటో దిగడం, ఆ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ కావడం, ఈఓకు ఫిర్యాదులు వెల్లడంతో సదరు ఉద్యోగిని ఈఓ సంజాయిషీ కోరారు. గురువారం సదరు ఉద్యోగికి వారం రోజుల లోపు సంజాయిషీ ఇవ్వాలని నోటీసు ఇచ్చారు.

ఉపాధి కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలి

మహానంది: ఉపాధి హామీ పథకం పనులకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీ హెచ్ఈఓ హుసేన్‌రెడ్డి కోరారు. వేసవి ఎండలు మండుతుండటంతో ఉపాధి కూలీలకు గురువారం ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పనులకు వెళ్లేవారు తరచూ మంచినీరు తీసుకోవాలన్నారు. ఎక్కువ సేపు ఎండలో పనులు చేయాల్సి వచ్చిన సందర్భంలో తలకు రుమాలు లేదా టోపీలు ధరించాలని విజ్ఞప్తి చేశారు.